# బొబ్బట్లు

పొన్నాడ సత్య ప్రకాశరావు



"మదర్ సీరియస్...స్టార్ట్ ఇమ్మీడియెట్లీ"

సీతాపతిరావు మాస్టారుగారిచ్చిన టెలిగ్రాం అందుకుని బయలుదేరాను స్వంత ఊరు రామచంద్రపురానికి.

రాజమండ్రి స్టేషన్‌లో ట్రెయిన్ దిగి బస్టాండ్ చేరుకున్నాను.

బయలుదేరాయి...బస్సు ముందుకు, మనసు వెనుకకు.

✻ ✻ ✻

రామచంద్రపురంలో విశ్వేశ్వర్రావు మాస్టారుగారంటే తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే మూర్తిభవించిన మంచితనం ఆయన. అడగని వాడిదే పాపం అనేటట్లుగా ఉండేది ఆయన

మంచితనం.

ఆయన మా నాన్నగారు. మేం నలుగురం అన్నదమ్ములం.

నేనే పెద్ద. ఇద్దరు చెల్లెళ్లు.

మా అందరి చదువులు మా నాన్నగారు పని చేస్తున్న స్కూల్లోనే ప్రారంభమై కాకినాడలో డిగ్రీతో ముగిశాయి. ఆయన సర్వీసులో ఉండగానే మా అన్నదమ్ముల పెళ్ళిళ్ళు రిటైరయిన అయిదేళ్లలో చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు కూడా అయిపోయాయి. రిటైరయినా ఆయన ఎవరి దగ్గరకు రాలేదు, అప్పుడప్పుడు చూసి పోవడం తప్ప. తను కట్టుకొన్న ఇంట్లోనే కడతేరాలి అనేవారు. తాతగారిచ్చిన పొలం మా ఎదుగుదలలో తరిగిపోయింది. మా ఇద్దరి ప్రాణాలకు ఎంత కావాలిరా...పెన్షన్ చాలు...ఇల్లుంది అనే వాళ్ళు. అలాగే గడిపారు కూడా.

ఆయనకంటూ ఆ ఇల్లు, పేరు తప్ప మరేమీ మిగుల్చుకోలేదు.

* * *

ఆయన కోరిందల్లా ఒక్కటే.

ప్రతి పండుగకు మేం ఆరుగురం మా మా సంసారాలతో రామచంద్రపురం రావాలని.

మా అందర్నీ పిల్లా పాపలతో చూడగానే అమ్మ పడే సరదా, హడావుడీ అంతా ఇంతా కాదు.

అంత వయసులోనూ రకరకాల పిండి వంటలు చేసి పెట్టేది. ముఖ్యంగా బొబ్బట్లు.

మా నాన్నగారికి, పెద్ద మనవడైన నా పుత్రుడు విశ్వేశ్వర్రావుకి ఇష్టమని (మా నాన్నగారి పేరే మా అబ్బాయికి పెట్టాను. అంతకన్నా ఆయనకి నేను ఏం చేశానో నాకు గుర్తు లేదు.) మా వాడంటే అమ్మకి ప్రాణం. ఆవిడ చేసిన బొబ్బట్లంటే మా వాడికి ప్రాణం.

మా ఆవిడా చేస్తుంది కాని వాడికి నచ్చవు.

"మామ్మే బాగా చేస్తుంది" అని వాడు మా ఆవిడని ఉడికిస్తాడు. అయినా పట్టణాలలో పరుగుల బ్రతుకులలో బొబ్బట్లు చేసే తీరికా, ఓపికా ఎవరికున్నాయి. కనీసం వాటి పేరు గుర్తున్నవాళ్ళు 'స్వగృహ' ఫుడ్స్‌లాంటి చోట్ల ఆర్డర్ ఇచ్చి చేయించుకుంటున్నారు.

మేం ఆరుగురం, మా మా సంసారాలతో వెడితే అక్కడ పూటకి ముప్పై విస్తర్లు లేవాల్సిందే.

పిల్లలకి పరీక్షలనో, సెలవు లేకనో కొంతమంది రాలేక పోయినా కనీసం పదిహేను విస్తర్లు గ్యారెంటీ.

అందరం కనీసం మూడు, నాలుగు రోజులుంటాం...

మేము నెలనెలా రెండు జీతాలు తెచ్చుకుంటున్నా బంధువులెవరైనా వచ్చి ఓ రెండు మూడు రోజులుండి "ఇంక వెళ్ళొస్తాం" అంటే మాట వరుసకి కూడా ఇంకో రెండు రోజులుండమనలేని పరిస్థితి. అలాంటిది పెన్షన్ డబ్బుల మీద బ్రతికే అమ్మ, నాన్న ఇంత ఆర్భాటం ఎలా చేస్తారో అర్థం కాదు. వారికి కొలమానం ప్రేమ అయితే మాకు డబ్బు. మేము ఏదైనా చేతిలో పెడితే తిరిగి ఏదో రూపంలో మనవళ్ళకి పుట్టిన రోజు కానుకలంటూ మాకే వస్తుంటాయి. అందుకే వెళ్ళినప్పుడల్లా ఏవో సరుకులు కొని పడేస్తూ ఉంటాను.

ఒకసారి నా మరదళ్ళ మాటలు చెవిన పడ్డాయి.

"ఏమిటే రమా! మామగారికి పెన్షన్ తప్ప వేరే ఆదాయం లేదు కదా...ఇంత ఖర్చు ఎలా భరిస్తున్నారంటావు?"


"ఏమోనే...మనకి తెలియకుండా ఇంకా పొలం, పుట్రా ఏమైనా ఉన్నాయేమో...మీ బావగారిని అడుగుతానుండు" ఇవీ వాళ్ళ మాటలు...పోకడలు.

నాకు తెలుసు ఆయనకున్న ఆస్తి ఆయన మంచి పేరు మాత్రమేనని. అడగ్గానే అడిగినవన్నీ ఇచ్చి, ఇచ్చినపుడే పుచ్చుకునే పచారి కొట్టువాడు ఆయన దగ్గర చదువుకున్న వాడే. నా క్లాసుమేటు కూడా. అలాగే బట్టల కొట్టువాడు, మందుల కొట్టువాడూ ఆయన శిష్యగణంలోని వారే.

ఇంక అమ్మ...

ప్రొద్దుట కాఫీ సెక్షన్ అవ్వగానే మడి కట్టుకుని వంటింట్లోకి వెడితే ఇంక అంతే! ఎవ్వరినీ సాయం కూడా చెయ్యనివ్వదు. "రోజూ ఇంటి పనులతోనూ, ఆఫీసు పనులతోనూ అలిసిపోయింటారు. ఈ నాలుగు రోజులు విశ్రాంతి తీసుకోండి" అనేది. మధ్యాహ్నం బొబ్బట్లతో భోజనాలు. సాయంత్రం నాలుగు దాటగానే మళ్ళీ కాఫీలు, టీలు, చిరుతిళ్ళు...మళ్ళీ రాత్రి వంట. ఇలా తెగ హైరానా పడిపోతుంది. తను చేసినవన్నీ ముఖ్యంగా మనవళ్ళకి మనవరాళ్ళకీ తినిపించి మురిసిపోయేది. చిన్నప్పుడు మేం ఎలా అల్లరి చేసేవాళ్ళమో వాళ్లకి చెప్పేది. పిల్లలు బజార్లో తిరిగి రాగానే దిష్టి తీసేది.

కోడళ్ళందరినీ తనకు తెలిసిన నాలుగు గడపలకు తీసుకెళ్ళి పరిచయం చేసేది. కానీ ఆ పిచ్చి తల్లికేం తెలుసు? ఓ నాలుగు రోజులు చుట్టపు చూపుగా రావడానికే అంత ఇంట్రెస్ట్ చూపించడం లేదని. ఆ వినయ విధేయతలు ఆ నాలుగు రోజులకే పరిమితం అని. అయితే అంతా





## వింధ్య మళ్ళీ తెలుగులో

ఎస్వీ కృష్ణారెడ్డి 'అభిషేకం'లో హీరోయిన్‌గా నటించిన వింధ్య తిరిగి టాలీవుడ్‌కు విచ్చేసింది. ఆ మధ్య 'సింహరాశి' చిత్రంలో ఐటమ్ సాంగ్ చేసిన వింధ్య ప్రస్తుతం తమిళంలో వ్యాంప్ తరహా, సెక్స్ ఓరియెంటెడ్ పాత్రలతో బిజీగా మారింది. ప్రస్తుతం 'సీతయ్య' చిత్రంలో హరికృష్ణ శత్రువర్గంలో ఉండే ఓ 'వ్యాంప్' తరహా పాత్రను చేస్తోంది. తిరుపతికి చెందిన ఈ భామామణి తెలుగు చిత్ర రంగం మీద పెద్దగా ఆసక్తి లేదు. తమిళంలోనే తనకు ఆదరణ ఎక్కువ లభిస్తోంది అంటోంది.

సవ్యంగా జరుగుతోంది కాబట్టి ఎవ్వరూ బయట పడలేదు.

ఏదో ఒక రోజు అసలు రంగు బయట పడుతుందనుకునేవాడిని. ఆ రోజు రానే వచ్చింది.

నాన్నగారి ఆరోగ్యం పాడయ్యింది, మా మనసులు ఎప్పుడో పాడయ్యాయి అనే విషయాన్ని వెలుగులోకి తెస్తూ.

పక్షవాతం, మైల్డ్‌గానే...అయితే కొంతకాలం బెడ్ మీద ఉండాల్సిన పరిస్థితి.

సెలవు పెట్టి ఆయన దగ్గర ఉండాల్సిన అవసరం...


ఉండలేని సంకటం...

సెలవు పెట్టి వెళ్ళడం కన్నా...అందరూ పట్టణాలలోనే ఉంటున్నారు కాబట్టి ఎవరి దగ్గరైనా పెట్టుకుంటే బాగుంటుంది...వైద్య సదుపాయాలు కూడా బాగుంటాయి. అయితే ఎవరి దగ్గర? మేం పాతికమంది అక్కడికి వెళ్ళినప్పుడు ఎవరికయినా చిన్న నలత కలిగితే వారిద్దరూ ఎంత కంగారూ, శ్రమ పడేవారో ఎవరికీ గుర్తు రాలేదు. ఇంతమందికీ ఆ ఇద్దరూ భారమయ్యారు. దగ్గర పెట్టుకోవడానికి ఎవరికున్న ఇబ్బందులు వాళ్ళు ఏకరువు పెట్టసాగారు. నాకూ ఇబ్బందులున్నా వాటి గురించి ఆలోచించినందుకు సిగ్గుపడి వారిద్దర్నీ నా దగ్గరకు తీసుకొచ్చాను. కొంచెం నెమ్మదించాక ఇంకా ఉండమన్నా, వినకుండా ఇద్దరూ రామచంద్రపురం వెళ్ళిపోయారు. వారి పిలుపులలో, చూపులలో తేడా లేకపోయినా ఆ తరువాత పండుగకు అందరూ రాలేదు. మొహం చెల్లక కొందరు రాలేదు. పండుగకు వచ్చినవాళ్ళను చూసి ఎంత సంతోషించారో రాని వాళ్ళను గురించి అంతే ఇదిగా ఆలోచించారు. అయితే ఆయన ఆరోగ్యంతో బాటు మా మధ్య సంబంధాలు కూడా క్షీణించటం మొదలుపెట్టాయి. ఊరు వదిలి రమ్మంటే రారు. ట్రీట్‌మెంట్ కోసం తప్ప. ఏ తండ్రీ అభిలషించని వంతులు మొదలయ్యాయి వారిని చూడటానికి. తల్లిదండ్రులకు ఎవరో పెట్టిన శాపం అయివుంటుంది ఈ వంతుల ప్రహసనం. పిల్లలెంతమందున్నా తల్లిదండ్రులిద్దరూ అందరినీ సాకుతారు. అందరూ కలిసి వారిద్దరిని చూడరు. "ఈ వారం వెళ్ళడానికి నాకు కుదరదు. వచ్చేవారం వెడతాను. ఈ వారం కూడా నువ్వే వెళ్ళన్నయ్యా..."ఇలాంటి సాకులు చెప్పే వాళ్ళు ఏం సాకుతారు. పైగా పెద్ద కొడుకంటేనే ఇష్టం అనే కితాబొకటి. కోపాన్ని, బాధని, పనులను పక్కన పెట్టి నా కర్తవ్యాన్ని నిర్వహించాను. ఆయన్ని పట్టించుకోని పిల్లల్ని ఆయనెప్పుడూ ఏ మాటా అనలేదు. చివరికి నేను దగ్గరుండగానే రామచంద్రపురంలోనే ఆయన ఇంట్లోనే కన్ను మూశారు. అంత్యక్రియలు శాస్త్ర ప్రకారం జరిపించాను ఖర్చుకు వెనుకాడకుండా. అంతా అయ్యాక ఎంత ఖర్చయిందో చెబితే తమ తమ

## అమీషా-బిపాసా

అమీషాపటేల్ విక్రమ్ భట్ సినిమాలో ముగ్గురు హీరోలతో కలిసి నటిస్తుందట. ఇలాంటి సినిమా అమీషాతో కాక బిపాసాతో జాన్ అబ్రహామ్, మిలింద్‌సోమన్, డినోమోరియాలను పెట్టి తీస్తే రియల్‌స్టోరీలా చాలా చక్కగా వచ్చేదని బాలీవుడ్ భోగట్టా. ఇంతకీ అమీషాను బిపాసా బనులా మార్చాలని విక్రమ్‌భట్ ఆలోచనా!





## తెలుగు చిత్రంలో కేంద్రమంత్రి

కేంద్రమంత్రి శత్రుఘ్నసిన్హా త్వరలో తెలుగు తెరపై కనిపించనున్నారు. ఆయన దాసరి నారాయణరావు దర్శకత్వం వహించే ఓ చిత్రంలో నటించనున్నారు. ఈ చిత్రంలో విజయశాంతి హీరోయిన్‌గా నటిస్తోంది. సహజంగా విజయశాంతి నటించే చిత్రాలు రాజకీయ రంగును పులుముకోవడం పరిపాటే అయిన ఈసారి కేంద్రమంత్రి విజయశాంతితో కలిసి నటించడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పైగా వీరిద్దరూ బి.జె.పికి చెందినవారు కావడం మరో విశేషం.

వంతు ఇచ్చేస్తామన్నారు తమ్ముళ్ళు. ఖర్చు కనబడుతూనే ఉంది. లెక్కలు తెలుస్తూనే ఉన్నాయి. అయినా నేను వారి వంతు ఎంతో చెబితే ఇస్తారుట. నేను సహనాన్ని కోల్పోయాను.

“ఆయన పోయింది అనారోగ్యం వల్ల కాదురా! మన వంతుల రోగం వలన” అంటూ పిచ్చి పట్టినట్లు అరిచాను.

తల వంచుకుని ఎవరి దారిన వారు వెడుతూ అమ్మని తమతో తీసుకెడతాం అన్నారు.

“అమ్మ ఎక్కడికీ రాదు. నాన్నగారు మసలిన ఈ ఇంట్లోనే ఉంటుంది ఆయన జ్ఞాపకాలే తోడుగా. ప్రక్కింటి సీతాపతిరావు మాస్టారు గారు కూడా “అక్కయ్యగారు మాకు పెద్ద దిక్కుగా ఇక్కడే ఉంటారు. మేము చూసుకుంటాం” అని చెప్పారు. “నేను నెలకొకసారి వచ్చి చూసి వెడుతుంటాను. మీరు తరచూ కనబడితే సంతోషిస్తుంది” అన్నాను. అమ్మ తన మనసులోని మాట చెప్పినందుకు సంతోషంగా చూసింది.

* * *

అలా అమ్మ అక్కడే ఉండిపోయింది. నెలలో నాలుగు ఆదివారాలలోనూ ఎవరో ఒక్కళ్ళం అమ్మని చూసి వస్తున్నాం. ఇంటి పనికి, బజారు పనికి తోడుగా ఉండటానికి ఓ పని పిల్లని కుదిర్చాం. నాన్నగారికి జూనియర్ అయిన సీతాపతిరావు మాస్టారు గాదిరి ప్రక్క ఇల్లే. ఆయన మాకు పెద్ద దిక్కు. అమ్మని అక్కయ్యగారూ అని పిలుస్తూ చేదోడు వాదోడుగా ఉంటున్నారు.

క్రిందటిసారి వెళ్ళినప్పుడు “విస్సూని (మా అబ్బాయిని) చూడాలని ఉందిరా” అంది అమ్మ. “వాడికి పరీక్షలు అవుతున్నాయి. అయిన వెంటనే తీసుకొస్తా”నని చెప్పాను. వాడికి రేపటితో పరీక్షలు అయిపోతున్నాయి. ఎల్లుండి వస్తున్నామని కబురు పంపాను. ఇంతలోనే ఈ టెలిగ్రాం. విశ్వానికి పరీక్షలు పూర్తి కాకపోవడంతో నేను ఒక్కడినే బయలుదేరాను, జనరల్ వీక్‌నెస్, కొద్దిగా బి.పి తప్ప పెద్దగా కంప్లైంట్స్ ఏమీ లేవు. ఏమయిందో మరి అనుకుంటూ...

* * *

నేను వెళ్ళేసరికి అంతా అయిపోయింది. అమ్మ నాన్నగారిని వెతుక్కుంటూ వెళ్ళిపోయింది.

“అక్కయ్యగారు వారం రోజులుగా నలతగా కనబడింది బాబూ...నాన్నగారి ఫోటో దగ్గరే కూర్చునేది. రెండు రోజుల నుంచి ఏవేవో మాట్లాడేది. ఆయన బాగా జ్ఞాపకం వచ్చారేమో అనుకున్నాను. మొన్ననే నీ ఉత్తరం వచ్చింది. నా విస్సు వచ్చేస్తున్నాడంటూ అరటి ఆకులు కోసి బొబ్బట్లు చెయ్యటం మొదలుపెట్టింది, ఇంకా నాలుగు రోజులకు కాని నీ మనవడు రాడమ్మా అంటున్నా వినకుండా. మతి స్థిమితం తప్పిందేమో అనుకున్నాను. మనసు కీడు శంకించి నీకు టెలిగ్రాం ఇచ్చి వచ్చేసరికి వంటింట్లోంచి మాడు వాసన వస్తోంది. పెనం మీద బొబ్బట్టు మాడిపోతోంది. అక్కయ్యగారు అచేతనంగా ప్రక్కనే పడి ఉన్నారు. ప్రక్కవాళ్ళ సాయంతో అమ్మని హాస్పిటల్‌కి తీసుకెళ్ళాము. డాక్టర్లు పెదవి విరిచేశారు. బాడీ అక్కడే ఉంది. పద వెడదాం” అన్నారు సీతాపతిరావుగారు.

వంటింట్లోకి నడిచాను.

నన్ను వెక్కిరించాయి, అరటి ఆకులపై దొంతరులుగా పేర్చిన బొబ్బట్లు.

